ఆ ఇద్దరికీ ఏదో సంబంధం ఉండి తీరాలన్నారు పంచాయతీ దార్లు.

లోకం వెంటనే నమ్మింది.

*　　　*　　　*

అసలు నిజం మాత్రం, ఆ కోనేటి గర్భంలో దాగి పోయింది.

---

23. ఎవరికి వారేనా?

"పంతు లింకా రాలేదా!" అంటూ, సాహెబ్ వచ్చి నాయుడికి ప్రక్క కొంచెం దూరంగా కూచున్నాడు. నాయుడు వూరికే తల వూపాడు.

"ఇవ్వాళ నేనే ఆలస్యంగా వచ్చా ననుకుంటున్నాను. అందరి కన్నా ముందువచ్చే పంతులు ఇంకా రాకపోవడం, ఏదో విశేషం వుందన్నమాటే" అని సాహెబ్, గడ్డం నిమురుకుంటూ అన్నాడు.

"మీరూ రాక, పంతులూ రాక ఒక్కణ్ణే ఎందుకు వచ్చానా, ఇకపోదాం అని ఏమీ తోచక కూచున్నాను" అని, తెల్లబడిపోయిన మీసాలను కొనవేలితో సవరిస్తూ నాయుడు అన్నాడు.

"ఏదో పెద్దపనిమీద వుండిపోయి వుంటాడు. కాని అసలు రాకుండా వుండడు" అంటూ సాహెబ్, మామూలుగా పంతులువచ్చే వైపుచూశాడు. నాయుడి దృష్టికూడా అటువైపే మళ్ళింది.

సాయంత్రం ఐదున్నరగంటలు అవుతుంది. సముద్రం వైపు నుంచి చల్లటిగాలి వీస్తోంది. బీచిలో, ఇసకలో ఎంతోమంది కూచు న్నారు. ఇంకా ఎంతోమంది వస్తున్నారు. తారురోడ్డు పక్కనే వున్న పేవ్‌మెంటుమీద, వరసగా అంతులేని ప్రవాహంలాగా జనం నడుస్తు

న్నారు. రెండువైపులా జనం నడుస్తున్నారు కాబట్టి సరిపోయిందికాని లేకపోతే, చెన్నపట్టణంలో ఉన్న జనమంతా ఒక మూలనుంచి ఇంకొక మూలకి చేరుకుంటున్నారా అని సందేహం కలిగేదే.

యూనివర్శిటీ ఎగ్జామినేషన్ హాలుకు ఎదురుగా, సిమెంటు బల్ల మీద నాయుడూ, సాహెబూ కూచున్నారు. వారిద్దరికీ మధ్య ఒక మనిషికి చోటు వుంది. అది పంతులు కూచునే చోటు.

రోజూ వాళ్ళు ముగ్గురూ అక్కడే కూచుంటారు. ఈ నాటి మాటకాదు- ఆరుసంవత్సరాలనుంచి, ప్రతిరోజూ వాళ్ళుముగ్గురూ, అదే వరసలో....నాయుడూ, పంతులూ, సాహెబూ....అక్కడ కూచుంటు న్నారు. మొదట్లో అక్కడ సిమెంటు బల్ల లేదు. నాగమల్లి చెట్టు ఉండేది. ఆ చెట్టుక్రింద కూచునేవారు. కార్పొరేషనువారు సిమెంటు బల్ల కట్టించాక, మొదటి రోజునే, ఈ ముగ్గురూ దానిమీద కూచున్నారు. అప్పటికీ ఇప్పటికీ అలా కూచుంటూనే ఉన్నారు.

*　　　*　　　*

నాయుడి స్వస్థలం వెంకటగిరి. ఎక్సైజు డిపార్టుమెంటులో ఇన స్పెక్టరుగా రిటైరయాడు. రిటైరవడానికి నాలుగేళ్ళ పూర్వమే, అతడు చెన్నపట్టణానికి బదిలీ అయివచ్చాడు. అతడికి ఒక్కడే కొడుకు. అతడికి ఏదో కంపెనీలో ఉద్యోగం దొరికింది. అంచేత నాయుడు చెన్నపట్టణం లోనే ఉండిపోవడానికి నిశ్చయించుకున్నాడు. ఉద్యోగపు రోజుల్లో సంపాదించుకున్న డబ్బుతో నయితేనేం, రిటైరయినప్పుడు వచ్చిన ప్రావిడెంటు ఫండుతో నైతేనేం, రాయపేటలో ఒక చక్కని యిల్లు కొనుక్కున్నాడు. ఉద్యోగపు రోజుల్లో దేవుడనీ, దయ్యమనీ అట్టే తాపత్రయపడలేదు కాని, రిటైరయిన తరువాత మాత్రం, కొంచెం కొంచెంగా దైవభక్తి కలిగింది. సన్‌లైట్‌సోప్ కంపెనీవారు అచ్చువేసిన లక్ష్మీ సరస్వతుల బొమ్మలకూ, శ్రీకృష్ణుడి బొమ్మకూ అద్దాలు కట్టించి, ప్రొద్దుటిపూట శుచిగా ఆ బొమ్మల ముందు నిలబడి అరగంటసేపు ప్రార్థన చెయ్యడం ఒక విధిగా పెట్టుకున్నాడు. సాయంత్రంపూట చల్ల

గాలికి బీచికి రావడం అలవాటు చేసుకున్నాడు. కొత్తలో ఒక చివరి
నుంచి మరొక చివరికి బీచి పొడుగునా పచారుచేసేవాడు. కాని, ఏళ్ళు
జరిగిన కొద్దీ ఓపికతగ్గి అక్కడక్కడ చతికిలపడేవాడు. ఓ రోజు,
పంతులు కూచునే నాగమల్లి చెట్టుదగ్గర చతికిలపడ్డాడు. ఆ యిద్దరికీ
మాటలు కలిశాయి.

* * *

పంతులు గోదావరిజిల్లావాడు. చాలాకాలం కలెక్టరాఫీసులో పని
చేశాడు. అదృష్టం తిరిగి, పదేళ్ళ వ్యవధిలో గబగబా ప్రమోషనుపొంది
తాసిల్దా రయాడు. తాసిల్దా రయేటప్పటికి, ఉద్యోగపరిమితి ముగిసి, అంత
కన్న ఎక్కువ ప్రమోషను పొందటానికి వ్యవధిలేక పోయింది. రిటై
రయాడు. కొంతకాలం స్వగ్రామమైన రామచంద్రపురంలో ఉన్నాడు.
కానీ, తన ఒక్కగానొక్క కూతురూ చెన్నపట్టణంలో ఉండటంచేత,
తనుకూడా అక్కడికి చేరాడు. అల్లుడు ప్లీడరు. తాను సంపాదించిన
ఆస్తి అంతా తన కూతురికి అప్పజెప్పవలసిందే. తన ఫించను డబ్బులు
తానూ, తన భార్యా తినగా, ఇంక నలుగురికి పెట్టడానికికూడా పనికి
వస్తాయి. అంచేత తను, అల్లుడి ఇంట్లో ఎన్నాళ్ళువున్నా అభ్యంతరం
లేదు. కంటక పడేవాళ్ళు ఎవరూ లేరు. కొత్తలో తను అల్లుడికి అతిథి
గానే ఉన్నా, కొంతకాలం గడిచేటప్పటికి, ఇంటి సద్దుబాటు అంతా
పంతులుమీదనే పడింది. అల్లుడి సంపాదన అంత పెద్దది కాకపోవడం
వల్లా, తన కూతురి కడుపుపండి నాలుగుకాయలు కాయడంవల్లా, ఎలా
గయితేనేం, అల్లుడే తన ఇంట ఇల్లరికం ఉన్నట్టుగా స్థితిగతులు చక్క
పడ్డాయి. చెన్నపట్టణం వచ్చినప్పటినుంచీ పంతులు బీచికి రోజూ వెడు
తూనే ఉన్నాడు. మొట్టమొదటిరోజునే, ఆ నాగమల్లి చెట్టు అతణ్ణి
ఆకర్షించింది. దానిక్రింద కూచున్నాడు. అప్పటినుంచీ అక్కడే
కూచుంటున్నాడు. కార్పొరేషనువారు సిమెంటుబల్లను కట్టించడానికి
ఆ చెట్టును కొట్టివేయించినప్పుడు పంతులకు చాలా కష్టం కలిగింది.

* * *

సాహెబ్ చెన్నపట్టణంలోనే పుట్టాడు. అక్కడే పెరిగాడు. పోలీసు డిపార్టుమెంట్‌లో చేరాడు. పట్టుదలతో పనిచెయ్యడంవల్లా, ఆ రోజుల్లో ఇంగ్లీషు చదువుకున్నవాళ్ళు పోలీసు డిపార్టు మెంటులో తక్కువగా ఉన్నందువల్లా త్వరగా సర్కిల్ అయాడు. తరువాత డిప్యూటీ సూపరింటెండెంటు అయాడు. చాలారోజులు తెలుగు జిల్లాలలో పనిచెయ్యడంవల్ల, తెలుగు బాగా వచ్చింది. తన భార్య చిత్తూరుజిల్లా మనిషి కావడంవల్ల ఇంట్లోకూడా హిందుస్తానీ మాట్లాడని సందర్భాలలో తెలుగే మాట్లాడుకుంటూ ఉండేవారు. సాహెబ్‌కు నలుగురు కొడుకులు. నలుగురూ కూడా గవర్నమెంటు ఉద్యోగాలలో ఉన్నారు. పెద్దకొడుకు చెన్నపట్నంలోనే పోస్టుమేస్టరుగా ఉన్నాడు. అంచేత, తన జన్మస్థలమైన చెన్నపట్నంలోనే సాహెబ్‌కూడా నివాసం ఏర్పరచుకొన్నాడు. ఓరోజున సాహెబ్ ఆడవాళ్ళను బీచికి తీసుకు వచ్చాడు నాయుడూ, పంతులూ కూచున్నచోటనే- ఆడవాళ్ళు పరదా కట్టిన రిక్షాలలోనుంచి దిగి, సముద్రపు ఒడ్డుకు వెళ్లారు. సాహెబ్ అటూ యిటూ తిరిగి, ఆడవాళ్ళతోటి పాటు సముద్రపు ఒడ్డుకు వెళ్ళడం ఇష్టంలేక, పంతులు పక్కనవచ్చి కూచున్నాడు. నాయుడూ, పంతులూ మాట్లాడుకుంటుంటే, మెల్లిగా తానుకూడా కబుర్లలోకి దిగాడు. సాహెబ్ కుటుంబం సముద్రపు ఒడ్డుంచి మళ్ళీ రిక్షాల దగ్గరకు వచ్చే టప్పటికి సాహెబ్ సంగతి నాయుడు పంతుళ్ళకీ, వాళ్ళిద్దరి సంగతీ సాహెబ్‌కూ కొంతవరకు అవగతమైంది. మరునాటినుంచి సాహెబ్ కూడా రోజూ బీచికి పోవడం సాగించాడు.

ముగ్గురూ ఉద్యోగాలనుంచి రిటైరయినవాళ్ళే; ఒకటి రెండు సంవత్సరాల తేడాలో, ముగ్గురూకూడా అరవయ్యోయేడికి సమీపంలోని వారే. ఎంచేతనో ముగ్గురి హృదయాలూ కలిశాయి. ప్రతిరోజూ ముగ్గురూ బీచికి వస్తారు. అక్కడే కూచుంటారు. ఏవో సంగతులు చెప్పుకుంటారు. ముగ్గురూ మూడు డిపార్టుమెంటుల్లో పనిచేసినవాళ్ళు. ఎన్నో అనుభవాలు వుంటాయి. అవన్నీ ఒకరి కొకరు చెప్పుకుంటారు. హృద

యాలు కలిసిన తరువాత, ఒక వ్యక్తివద్దనుంచి మరొక వ్యక్తి స్వార్థాన్ని ఏమీ కోరనప్పుడు, ఒకరి కొకరు కష్టసుఖాలను, ఇంటి సంగతుల్నికూడా మర్మం విడిచి చెప్పుకుంటారు. వాళ్ళకి ఒక విధమైన ఆత్మీయత ఏర్పడు తుంది. ఈ ముగ్గురిలోనూ అలాటి నిష్కల్మషమైన ఆత్మీయత కలిగింది.

బీచికి రోజూ వచ్చేవాళ్ళందరూ యీ ముగ్గుర్నీ చూడకపోలేదు. విడువకుండా ప్రతిరోజూ అలా అక్కడే కూచునే యీ త్రిమూర్తులూ ఎవర్రా అని కొంతమందికి అనిపించకపోలేదు. ఎప్పుడూ ఆ బల్లను ఆక్ర మించుకుని, మనమెవరం కూచోకుండా చేస్తున్నారే అని కొందరు విసుక్కోకపోలేదు.

కాని, యీ ముగ్గురు మిత్రులూ, ఇతరుల భావాలనూ, ఇతరుల ఆలోచనలనూ ఊహించలేదు. తమ ప్రపంచం తమది. పగలంతా ఏ పనుల్లో, ఎలా కాలం గడిపినా, సాయంత్రం ఆ బీచిలో ముగ్గురూ కలుసుకునేటప్పటికి, వారికి మిగతా ప్రపంచం ఎందుకూ అక్కరకు వచ్చేది కాదు. తమ ధోరణే తమది. ఆ ముగ్గురు కూడా, ఒకరినుండి మరొకరు లాభాన్నేమీ పొందగోరలేదు. ఒక్కొకరిది ఒక్కొక్క ఒంటరితనం. ముగ్గురూ కలిసినప్పుడు, వారిది ఒక ప్రత్యేకమైన, సంయుక్తమైన ఒంటరితనం. ఎవరి ఒంటరితనాన్ని వారు మరిచి పోయేవారు.

పంతులు రాకపోవడంవల్ల నాయుడికీ, సాహెబ్‌కీ కూడా ఏమీ తోచలేదు. వాళ్ళిద్దరికీ మధ్య పంతులు కూచునే జాగా ఖాళీగా వుంది. రోజూ వీళ్ళని చూస్తూ పేవ్‌మెంటు మీద నడిచేవాళ్ళు, యివ్వాళ వీళ్ళిద్దరి మధ్య ఏర్పడిన ఖాళీని గమనించకపోలేదు.

చీకటి పడవస్తోంది. ఇంకా పంతులు రాలేదు.

"ఎంచేత నంటారు?" అని నాయుణ్ణి ప్రశ్నించాడు సాహెబ్. నాయుడు మాత్రం ఏం చెప్పగలడు?

"ఏమైనా జబ్బు చేసిందేమో?" అని అనబోయాడు కాని, అంత మాట అనడానికి అతడికి మనస్సు ఒప్పలేదు.

"ఏమో సార్, ఆశ్చర్యంగా వుంది" అనేసి పూరుకున్నాడు.

ఇంతలో నలుగురు కుర్రాళ్ళు ఆ సమీపంలోకి వచ్చారు. వాళ్ళు కొంచెం అల్లరి బాపతు. అవతలి వాళ్ళ మనస్సు ఎలా ఉంటుందో, ఏం బాధపడుతుందో ఆలోచించకుండా, ఎవరిని బడితే వారిని, తమకు ఏ మాట తోస్తే ఆ మాట అనేసేరకం. వాళ్ళు రోజూ, యీ ముగ్గురు మిత్రుల్నీ చూస్తూనే ఉన్నారు. కాని, కట్టుగా కూచునే ఆ ముగ్గుర్నీ ఏమీ అనలేకపోయేవారు. ఇవ్వాళ, వీరిలో ఒకరు తక్కువ అయేసరికి, వాళ్ళకి ధైర్యం వచ్చినట్టుంది. వీరి లోకువ కనపడినట్టుంది.

"మధ్యవాడు రాలేదే యివ్వాళ!" అని ఒక డన్నాడు.

"చాలారోజులు బ్రతికాడులే, ఎగిరివుంటాడు" అని మరొక డన్నాడు. కాలేజీ చదువును యింత గొప్ప హాస్యానికి వినియోగించి నందుకు, మిగిలిన యిద్దరూ గొప్ప ఆనందంతో నవ్వారు. ఈ కాస్త పనీ చేసి వాళ్ళదారిన వాళ్ళు వెళ్ళిపోయారు

ఈ మాటలు నాయుడికీ, సాహెబుకూ వినిపించాయి. వారి మనసులు చివుక్కుమన్నాయి. గుండెలు అదిరాయి.

తమ వయస్సూ, మరణానికీ తమకూ గల సామీప్యమూ, ఈనాటి తరానికీ, తమ తరానికీగల దూరమూ, అన్నిటికన్న ముఖ్యంగా తమ ఒంటరితనమూ, చప్పున అతి కఠోరంగా, అతి దారుణంగా వారి మనస్సుల్లో గోచరించాయి.

ఒకరి మొహం ఒకరు అతిదీనంగా చూసుకున్నారు. భయంకరమైన ఒంటరితనాన్ని మరిచిపోవడానికి ఒకరి దగ్గరకు మరొకరు జరిగారు. పంతులు జ్ఞాపకం వచ్చాడు. పంతులు చోటును పంతులికి అట్టేపెట్టాలని వారిద్దరి అంతరాత్మల్లోనూ తట్టింది. మళ్ళీ యథాస్థానాలకు జరిగారు.

చీకటి పడిపోయింది. పంతులు రాలేదు. ఇక వారిద్దరూ అక్క
కూచోలేకపోయారు. మనస్సులు వేడెక్కిపోయాయి. గుండెలు
వెక్కిపోయాయి.

"గుడ్ నైట్" అని చెప్పుకొని ఎవరి దారిన వారు
పోయారు.

నాయుడికీ, సాహెబుకూ ఆ రాత్రంతా నిద్ర పట్టలేదు.
స్సంతా కలవరపడిపోయింది. తమ వృద్ధాప్యపు బరువంతా ఒక్కసా
వారిని క్రుంగదీసింది. ఇన్నాళ్ళూ వారు యెన్నడూ ఆలోచి
మృత్యువు వారి కళ్ళ ముందు నాట్యమాడ సాగింది. అరవయే
పాటు బ్రతికేవారు చాలా తక్కువమంది కదా! తమకు కూడా రో
దగ్గరికి వచ్చి ఉంటాయి. పంతులు బీచికి రాకపోవడం చూస్తే అ
ఏదో జబ్బు చేసినట్టే ఉంది. ఇంత వయస్సులో జబ్బు చెయ్య
బ్రతకడమూనా? తమ సంగతీ అంతే. ఆ రాత్రంతా వారికి మరణ
గురించిన ఆలోచన తప్ప మరొకటి లేదు.

మరునాడు ప్రొద్దున నాయుడుగాని, సాహెబ్‌గాని మం
మీద నుంచి లేవలేదు. వారి కుమారులు వెళ్ళి డాక్టర్లను పిలు
వచ్చారు. డాక్టర్లు థర్మామీటర్లు పెట్టి శరీరంలోని వేడిని కొలి
మనస్సులలో ఉన్న ఆరాటాన్ని చూచాయగానైనా గ్రహిం
పోయారు. డాక్టర్లు మందు పంపించారు. సాయంత్రం బీచికి
వేళ అయింది. నాయుడుగాని, సాహెబ్‌గాని బీచికి వెళ్ళలేకపోయ
దానివల్ల వారి మనస్సులు మరింత కలవరపడ్డాయి; జ్వరం మ
హెచ్చింది.

పంతులు ఆనాడు బీచికి వచ్చాడు. అంతకు ముందునాడు
బీచికి రాకపోవడానికి కారణం తన కూతురూ, అల్లుడూ బల
పెట్టడంవల్ల సినిమాకు వెళ్ళడమేనని, తన మిత్రులకు క్షమాపణ

ద్దరూ అక్కడామని వచ్చాడు. కాని, మిత్రులు రాలేదు. ఒక్కడూ ఎంతోసేపు గుండెలు ...న్నాడు. మిత్రులు రాలేదు.

అల్లరి కుర్రాళ్లు నలుగురూ అతణ్ణి ఒక్కణ్ణే చూశారు.

"నిన్న ఈయన చచ్చాడనుకుంటే, ఇవ్వాళ వాళ్ళిద్దరూ చచ్చి ...న్నారే!" అని చెప్పుకుంటూ, పగలబడి నవ్వుకుంటూ వెళ్ళి ...యారు. పంతులు మనస్సు చివుక్కుమన్నది. తాము ముగ్గురు ...తా యిక చచ్చిపోవలసినవాళ్ళ లిస్టులోని వారన్నమాట. ముగ్గురూ ...పోతే, సహజంగా జరగవలసిందేదో జరిగిందని అంతా అను ...టా రన్నమాట. అంటే తాము చావకపోవడంలో ప్రకృతి విరుద్ధ ...దేదో ఉందన్నమాట! ఒంటరితనంలో, చావులోని ఒంటరితనం యెదుట కట్టగా పంతులు అక్కడ కూచోలేకపోయాడు. నడిచి ...లేక రిక్షాలో యింటికి వెళ్లాడు.

* * *

మరునాడు, యూనివర్సిటీ ఎగ్జామినేషన్ హాలుకు యెదురుగా బల్ల ఖాళీ అయింది. దాని మీద యెవరూ కూచోలేదు. అల్లరి ...ళ్ళు నలుగురూ దాని వంక చూసి, కూచుందామా అంటే ...కుందాం అనుకొని, "ఆ ముసలాళ్ళు ముగ్గురూ వస్తారేమో" అను తమ దారిని తాము వెళ్ళిపోయ్యారు.

ముసలివాళ్ళు ముగ్గురూ రాలేదు. మళ్ళీ మరునాడు, ఆ కుర్రాళ్లు ...బల్లమీద కూచోకుండా వుండలేకపోయారు. ముగ్గురు ముసలివాళ్ళ ...న్ని నలుగురు కుర్రాళ్ళు ఆక్రమించారు. ముసలివాళ్ళ స్థానం వాళ్ళదే నన్నట్టు, ఆ బల్ల ఆ నలుగురికీ సరిపోయింది.

కుర్రాళ్ళకి ముసలాళ్ళ ఆలోచన అనవసరం. అంచేత వాళ్లు ...ముగ్గుర్నీ గురించీ ఆలోచించనేలేదు. ఆ నాడు సాయంత్రం ట్రిప్లి ...లోని సాహెబుల సమాధి స్థలంలో మరొక సమాధి ఏర్పడిం...

ట్రిప్లికేన్ శ్మశానానికి రెండు శవాలు చేరాయి. ఒ
నాయుడు, ఒకటి పంతులు.

ఈ యిద్దరు మిత్రులకైనా, కడసారి కూడా సామీప్యం
పోయింది. కులం అడ్డు వచ్చింది. బ్రాహ్మణులను దహించడాని
ఘట్టం వేరు. బ్రాహ్మణేతరులను దహించడానికి ఘట్టం వేరు!

కాని, ఈ రెండు శవాల పొగలూ ఒకదానితో మరొ
కలుసుకోక పోలేదు. గాలి వాలులో, సాహెబుల సమాధుల మీదుగా,
విస్తరిల్లుకోకపోలేదు. బహుశా, సాహెబ్ సమాధి మీదుగా వ్యాపిం
'చనిపోయినా, మనం వేరుకాదు సుమా!' అని సమాధి చెవిలో
ఉంటాయేమో కూడా!

Book Stall
&
SUPPLIERS
HYDERABAD